క్లుప్తంగా

మెడికల్ షాపులో చోరీ

ఖానాపురం : మండలంలోని రామలింగయ్యపల్లిలో చోరీ జరిగింది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధరావుపేట గ్రామానికి చెందిన ఫయాజ్ రామలింగయ్యపల్లిలో ఫయాజ్ మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు. ఇందులోనే మినీ ఏటీఎం సెంటర్ కూడా ఉంది. ఈ క్రమంలో గురువారం రాత్రి షాపులో రూ.45 వేలను పెట్టి షటర్ వేసి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం పక్కన ఉన్న మరో షాపు నిర్వాహకుడు చూసి చోరీ జరిగిందని ఫయాజ్‌కు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. బాధితుడు సమాచారం మేరకు పోలీసులు మెడికల్ షాపును పరిశీలించారు.

గుడుంబా స్థావరంపై దాడి



సంగెం: మండలంలోని తిమ్మాపూర్ శివారులో గుడుంబా స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేసినట్లు ఎస్సై ఎం.భరత్ తెలిపారు. కానిస్టేబుళ్లు శంకర్, కుమారస్వామి దాడి చేయగా చెలుకలపల్లి రవి వద్ద 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. 600 లీటర్ల పాకం పారబోసి, డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రవిపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కమిటీ ఎన్నిక


సురేష్, అధ్యక్షుడు

నెక్కొండ: మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు గిరగాని శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడిగా కారింగుల సురేష్, ఉపాధ్యక్షుడిగా గడ్డం ఆనందం, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపెల్లి చెన్నకేశవులు, కోశాధికారిగా గడ్డం ముఖ్య సలహాదారులుగా కక్కెర్ల నాగయ్య, కదురు సాంబయ్య, గడ్డం శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో త్వరలో విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకోసం కమిటీ సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

గీసుకొండ : వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 11న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు వి.వెంకటరత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గొర్రెకుంట గ్రామంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పూర్ణయ్య, మాదిగ బార్ కౌన్సిల్ మెంబర్ బారపాక దయాకర్, తెలంగాణ రాష్ట్ర లాయర్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు మైదం జయపాల్, నాయకులు జన్ను స్వామి, మంద కుర్నేలు, పద్మ, కర్ణ, స్వరూప, హేమలత, స్వామి, సంధ్య పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని విద్యా విభాగం (ఎడ్యుకేషన్) పరిశోధకుడు వెంకటేశ్వర్లు భూక్యకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఏ స్టడీ ఆఫ్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ వాల్యూస్ అండ్ వాల్యూ ఓరియంటేషన్ అమాంగ్ టీచర్స్ ఆఫ్ ట్రైబల్ కమ్యూనిటీస్ ఇన్ ప్రైమరీ అండ్ సెకండరీ స్కూల్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి వెంకటేశ్వర్లు భూక్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి తెలిపారు.

సామ్రాజ్యవాద ప్రేరేపిత యుద్ధాలు వద్దు



హన్మకొండ: సామ్రాజ్యవాద ప్రేరేపిత యుద్ధాలు వద్దని, ప్రపంచశాంతి కావాలని పౌర ప్రజా సంఘాల ఐక్య వేదిక కో ఆర్డినేటర్ నల్లెల రాజయ్య కోరారు. పాలస్తీనా గాజాపై ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తూ హనుమకొండలో పౌర ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం సాయంత్రం ర్యాలీ తీశారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఇజ్రాయిల్ – పాలస్తీనా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న బీభత్స యుద్ధాన్ని మాటల్లో చెప్పలేమని ఆందోళన వ్యక్తం చేశారు. దురాక్రమణ నీతిలో ఇజ్రాయిల్ ఎంతో శక్తివంతంగా మారి పాలస్తీనా దేశంలో నిత్యం వేలాది మంది చిన్నారులను చంపేయడం, భవనాలను కూల్చేయడం దారుణమని వాపోయారు. ఇజ్రాయిల్ చేస్తున్నది యుద్ధం కాదని దురాక్రమణ అని అన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

● బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

పర్వతగిరి: ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని తురుకల సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే.అక్బర్‌పాషా అరూరి రమేష్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు, జితేందర్‌రెడ్డి, ఏకాంతంగౌడ్, ఏర్పుల శ్రీనివాస్, జంగిలి బాబు, గ్రామ పాలకవర్గ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాపాక నాగయ్య, మహ్మద్‌అలీ, వడ్లకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన గౌడ సంఘం సొసైటీ సభ్యులు శుక్రవారం అరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు, బొమ్మెర ఏకాంతంగౌడ్, బొమ్మెర లింగమూర్తిగౌడ్, యాకాంతం, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్ష మెజార్టీతో గెలిపించుకుంటాం


వర్ధన్నపేటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వర్ధన్నపేట: అరూరి రమేష్‌ను మూడోసారి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ నాయకులు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, కౌన్సిలర్ తుమ్మల రవీందర్ అన్నారు. శుక్రవారం అరూరి రమేష్ గెలుపు కోసం వర్ధన్నపేట పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలతో గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించి అరూరి రమేష్‌ను గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో పొందుపరచని ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేశారని, ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించిన హామీలు అధికారంలోకి రాగానే అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో కంజర్ల రవికుమార్, కొండేటి సంపత్, సుధాకర్, మల్లెపాక బాస్కర్, తుమ్మల శ్రీధర్, వల్లందాసు భాగ్య, ఎర్ర శ్రావన్‌కుమార్, మల్లెపాక అశోక్, ఐయిత యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

'చల్లా' గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


సంగెం: మాట్లాడుతున్న పురుషోత్తం

సంగెం: పరకాల ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని మూడోసారి గెలిపించడమే లక్ష్యంగా యువత పనిచేయాలని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండలంలోని కాపులకనిపర్తి, గుంటూరుపల్లి గ్రామాల్లో యూత్ కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డికి లక్ష మెజారిటియే లక్ష్యంగా ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో యూత్ మండల ప్రధాన కార్యదర్శి బొమ్మల శంకర్, ఉప సర్పంచ్ హరిబాబు, నాయకులు సదిరం రవికుమార్, మోతె శ్రీనివాస్, గుమ్మడి బాబు, సురేష్, శ్రీకాంత్ యూత్ నాయకులు బందెల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డికి మాదిగ హక్కుల దండోరా మద్దతు

బీఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికే దళిత సంఘాలు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి మెట్టుపల్లి కొమురయ్య తెలిపారు. శుక్రవారం సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని బీఆర్ఎస్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నేటికీ స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. ఈసందర్భంగా మాదిగ హక్కుల దండోరా సంగెం మండల కమిటీ కన్వీనర్‌గా మెట్టుపల్లి సునీల్, కో కన్వీనర్‌గా మాంకాల మొగిలిలను ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల అంజనేయులు, రాష్ట్ర నాయకులు కాయిత ప్రసాద్, జిల్లా కార్యదర్శి కొట్టే శ్రవణ్‌కుమార్, పసునూరి ప్రసాద్, వక్కల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న రేవూరి


పూజలు చేస్తున్న ప్రకాష్‌రెడ్డి

గీసుకొండ: మండలంలోని కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామిని కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనను ఆలయ సంప్రదాయంగా అర్చకులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబం ఇలవేల్పు అయిన కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, ఎంపీపీ సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుకొండ : మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాసి రాంబాబు, కాగిత అశోక్ శుక్రవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి చల్లా ధర్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దళితులను అన్ని రాజకీయ పార్టీలో ఓటు బ్యాంకుగా వాడుకున్నారని, దేశంలోనే తొలిసారి దళితబంధు పథకాన్ని తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సిరిశె శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనుగొండలో పశు వైద్యశిబిరం


మందులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు

గీసుకొండ : మండంలోని మనుగొండ గ్రామంలో పశు సంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక పశు వైద్యాధికారి వడేపల్లి రమేష్, డాక్టర్ గైని శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని 78 పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 32 పశువులకు నట్టల నివారణ మందులు, 5 పశువులకు కృత్రిమ గర్భధారణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జేవీఓలు కవికుమార్, డి.నాగమణి, ఎల్ఎస్ రామ్మోహన్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎండీ జహంగీర్, గోపాల్‌మిత్రలు టి.అనిల్‌కుమార్, కె.రమేష్, బి.సుధీర్, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నియామకం


కిసాన్ సెల్ నూతన కమిటీతో రైతులు

వర్ధన్నపేట: వర్ధన్నపేట పట్టణ పరిధిలోని డీసీ తండాకు చెందిన ఆంగోతు నాను కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఈ పదవి కట్టబెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఆంగోతు స్వామి నాయక్, వైస్ ప్రెసిడెంట్‌గా కీమా నాయక్, సభ్యులుగా మాలోతు స్వామి నాయక్, నేతావత్ మంగ్య నాయక్,. భూక్యా జేత్య నాయక్‌లను నియమించినట్లు వెల్లడించారు.

ప్రచార కోఆర్డినేటర్‌గా..


బుస్సాని రమేష్

దుగ్గొండి: మండల బీఆర్ఎస్ ప్రచార కోఆర్డినేటర్‌గా మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బుస్సాని రమేష్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఉత్తర్వులు వెలువరించారు. అసెంబ్లీ ఎన్నికలతోపాటు రాబోయే అన్ని ఎన్నికలలో మండల ప్రచార కోఆర్డినేటర్‌గా రమేష్ వ్యవహరిస్తారని తెలిపారు.

ఎన్నిక


మైస శ్యాం సారంగపాణి

వర్ధన్నపేట: వర్ధన్నపేట పట్టణానికి చెందిన మైస శ్యాంను గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా గుడిబోయిన సారంగపాణిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు దీటి మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఐక్య పోరాటాలతోనే రిజర్వేషన్ల సాధన

● రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

పరకాల: ఐక్య పోరాటాలతోనే రాజకీయ, సామాజిక రిజర్వేషన్లను సాధించుకోవచ్చని తెలంగాణ మాలపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆ సమితి సీనియర్ నాయకుడు దుబాసి వెంకటస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మాలల ఓట్లు కీలకమన్నారు. రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు మాలలను గుర్తించి హక్కుల అమలు, సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తామంతా ఏకమై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలవాలంటే తమ ఓట్లు కీలకమనే విషయాన్ని మరిచిపోవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాలలు ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. ఐక్యంగా హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబాసి కృష్ణప్రసాద్, శ్రీరాముల పైడి, కొనమాల పాపయ్య, బోగం శ్రీనివాస్, పంజాల సారంగపాణి, పసుల శంకర్, డాక్టర్ సంజీవ్, దండ్రె నారాయణ, దండ్రె సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టాలి


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


దుగ్గొండి: పూజలు చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్

నర్సంపేట: నియోజకవర్గంలో అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు పట్టణంలో శుక్రవారం 15వ వార్డులో 15వ వార్డు అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య, పదో వార్డులో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, 13వ వార్డులో కౌన్సిలర్ రుద్ర మల్లీశ్వరిఓంప్రకాశ్, 16వ వార్డులో కౌన్సిలర్ వేల్పుగొండ పద్మరాజు, 1వ వార్డులో కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం, వార్డు ఇన్‌చార్జి గోనె యువరాజులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.

అభివృద్ధి ప్రదాతకు అండగా నిలవాలి

నల్లబెల్లి: నర్సంపేట నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మూడుచెక్కలపల్లి నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం సుదర్శన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జ్ చెట్టుపల్లి మురళీధర్, నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పాలెపు రాజేశ్వర్‌రావు, కొత్తపల్లి కోటిలింగాచారి, గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లే శివాజీ పాల్గొన్నారు.

సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం పూజలు

దుగ్గొండి: నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని నాచినపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ శుక్రవారం పూజలు చేశారు. అనంతరం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, గ్రామపార్టీ అధ్యక్షుడు బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, గుడిపెల్లి ధర్మారెడ్డి, నాగరబోయిన మోహన్, రాజిరెడ్డి, శ్రీరామోజు ప్రభాకర్, శ్యాంసుందర్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

కొండేటి శ్రీధర్ గెలుపునకు కృషి


సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు

పర్వతగిరి: ప్రధాని మోదీ కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి వర్ధన్నపేటలో బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ గెలుపునకు పార్టీ కార్యకర్తలు, శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లు కృషి చేయాలని వరంగల్ మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అధ్యక్షతన మండల యూత్ కన్వీనర్లు, శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్ధన్నపేటలో ఈసారి బీజేపీ పాగా వేయాలని అందుకు కొండేటి శ్రీధర్ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ ఒకటేనని ప్రజలు ఎవరిని నమ్మి ఓటు వేయొద్దని, రాష్ట్ర ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని, అందుకు బీజేపీకి పట్టం కట్టేందుకు యువత ముందుండాలని కోరారు. రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు, మల్లాడి తిరుపతిరెడ్డి, జాటోతు శ్రీనివాస్‌నాయక్, ప్రభాకర్, వినోద్‌కుమార్, కుడికాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

'దొంతి'ని అధిక మెజార్టీతో గెలిపించాలి

● కాంగ్రెస్ నాయకుల ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


మోకాళ్లపై గుడిమెట్లు ఎక్కుతున్న నాయకులు

నర్సంపేట: నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని 18, 19, 20వార్డుల్లో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, 9వ వార్డులో క్లస్టర్ ఇన్‌చార్జి చింతల సాంబరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, 22వ డివిజన్‌లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు.

కోనాపురంలో ప్రచారం..

చెన్నారావుపేట: దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సర్పంచ్ తప్పెట రమేష్, మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మండలంలోని కోనాపురం, అమీనాబాద్‌తో పాటు పలు గ్రామాల్లో మాధవరెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మోకాళ్లపై గుడిమెట్లు ఎక్కిన నాయకులు

దుగ్గొండి: నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపొందాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మోకాళ్లపై కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ మెట్లు ఎక్కారు. అనంతరం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, వేముల ఇంద్రదేవ్, మట్ట రాజు, నరిగె ప్రవీణ్, పాదిల నరేష్, కొరె రాజేష్ పాల్గొన్నారు.

మోకుదెబ్బ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా రాధిక



నెక్కొండ: మండల కేంద్రానికి చెందిన కక్కెర్ల రాధికను సర్వాయి పాపన్న మోకుదెబ్బ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్య తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కె వీరస్వామి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఆమెను నియమించినట్లు తెలిపారు. అనంతరం ఆమెకు నియామక పత్రం అందించగా పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ.. గీతాకార్మికుల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం సంఘం రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర సలహాదారు కదురు సాంబయ్య, నాయకులు తాళ్లపెల్లి చెన్నకేశవులు, కొయ్యడ ప్రశాంత్, గడ్డం ఆనందం, ఎలికట్టె శ్రీనివాస్, కక్కెర్ల యాకయ్య, గడ్డం అశోక్ పాల్గొన్నారు.

కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు


బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గోపాల్‌రావు

రాయపర్తి: పార్టీ బలోపేతంతోపాటు బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బంధనపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పకిడె వీరేశం బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, గబ్బెట బాబు, ముత్తడి సాగర్‌రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఎలుకపెల్లి రమేష్, దీప్లానాయక్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సామాజిక తనిఖీ ప్రజావేదిక


ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

దామెర: జాతీయ ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. డీఆర్డీఓ శ్రీనివాసకుమార్ సమావేశానికి అధ్యక్షత వహించగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికిగాను 219 పనుల్లో రూ. 2,39,00,000 ఖర్చుకు సంబంధించిన వివరాలపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం సభ్యులు పలు సందేహాలు లేవనెత్తగా పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది సమాధానం తెలిపారు. కాగా సీతారాంపూర్, ఊరుగొండ గ్రామాలకు సంబంధించిన పనుల విషయమై రూ. 1,273 జరిమాన విధించారు. అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాసరావు, అబుడ్స్‌మన్ నాగరాజు, విజిలెన్స్ అధికారి నర్సింహారెడ్డి, ఎస్టీఎం వేణు, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రంగాచారి, ఏపీఎం ఝాన్సీ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత


క్రీడా సామగ్రి అందజేస్తున్న దాతలు

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకులం విద్యార్థులకు సామాజిక సేవా దక్షత ఫిలాసఫీ మద్దిరాజ్ సాయిరతన్ జన్మదినం సందర్భంగా క్రీడ సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సన్ని అన్న యువసేన అధ్యక్షుడు మదూరి అఖిల్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో గురుకుల ఎస్‌ఓ మిట్టపల్లి జ్యోతి, కత్తి స్వామి, ప్రణీత్ పాల్గొన్నారు.